# తుప్పు ధ్వంసం చేస్తుంది

త్రీ-ఇన్-వన్ బ్రాండ్ ఆయిల్ తుప్పును నిరోధించడానికై తప్పనిసరిగా వాడవలసిన నూనె. ఉత్తమ నాణ్యత గల నూనెలు కలిపి ప్రత్యేకించి తయారు చేయబడిన ఈ నూనె కందెన నూనెగా పనిచేస్తుంది, యంత్ర భాగాలను శుభ్రం చేసి కాపాడుతుంది.




## త్రీ-ఇన్-వన్

బ్రాండ్ ఆయిల్

తుప్పు నిరోధించడానికి తప్పనిసరి

• శ్రీ మేనర్స్ అండ్ కం. లి. వారి ట్రేడ్ మార్కు. వాడకానికి లైసెన్సుదారు. OBM/8273/TEL



దినపత్రికనే చదవండి!!

ఆంధ్రజ్యోతి

. సునిశిత వార్తలకు, సముచిత వ్యాఖ్యలకు


కళ్ళు తెరచాను. అంతామసక మసకగా కనిపించింది. ఎక్కడ నుంచో ఎక్కడకో వచ్చినట్లుంది. ఎక్కడ నుంచో ఏవో మాటలు వినిపిస్తున్నాయి. ఎవరో రాగయుక్తంగా పద్యాలు శ్రావ్య కంఠంతో పాడు తున్నారు. ఇంకెవరో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఎవరో ఉపన్యాసం ఇస్తున్నారు. ఎవరో పాటలు పాడుతున్నారు. ఇన్ని శబ్దాలూ చెవిని చేరుతున్నా గోలగోలగా అనిపించడం లేదు ఎందుకోగాని. కోయిలలు కూత పెట్టినయట్లూ మల్లెలు

**అక్టోబరు 18వ తేదీ విశ్వనాథ వర్ధంతి**

నేల జారుతున్నట్లూ, కొలనులో అలలు సవ్వడి చేస్తున్నట్లూ ఉంది. దివ్య పరిమళం ఏదో హృదయంలో అననుభూతమైన అనుభూతి కలిగిస్తోంది. ఏదో కలగా ఉంది.

ఇంతలో పూర్తిగా మెలకువ వచ్చింది. దృశ్యములు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏదో ఒక నందనోద్యానవనంలో ఉన్నట్లు గ్రహించాను.

మెల్లగా లేచి కూర్చున్నాను. ఏదిక్కున చూసినా నవ్య సుగంధంతో పూలు విరబూసి ఉన్నాయి. ప్రశాంతత ఎటు చూసినా ఆవరించుకుని ఉంది.

ఇంతలో ఎవరో నా వైపుకు వస్తున్నట్లు గమనించాను. ఆ వస్తున్నది ఒక యువతి. పదునారేండ్ల జవ్వని వలె ఉన్నది. ఆమె సౌందర్యం అవర్ణనీయమైనది, అసాదృశమైనది. నన్ను నేను మరచి ఆమెను చూస్తూండి పోయాను. ఆమె నా దగ్గరకు వచ్చింది. ఆమె ముఖంలోకి చూశాను. అద్భుత సౌందర్యంతో అలరారుతూన్నా ఆమెను చూడగానే ఒకానొక గౌరవ భావం కలుగుతోంది. ఈమె ఎవ్వరో? వేఁక్కడకు ఎందుకు వచ్చానో? ఇది కలా?

అవునన్నట్లు ఆమె నవ్వింది. ఆ స్నిగ్ధమధుర దరహాసం నన్ను విభ్రాంతాత్మున్ణి చేసింది.

"ఓయీ! ఇది యొక కలగ భావింప కొనుము. నీ మనసున కదలాడు సందేహముల నివృత్తి చేయుడానికి ఇది ఒక మార్గమనుము. ఇది- ఆంధ్ర సాహితీ నందనోద్యానవనము"

అన్నదామె.

నేను హర్షాతిరేక మానసుణ్ణి అయ్యాను.

''నేను ఆంధ్ర కవితను''

తెలియచెప్పగరాని భావన హృదంతరాళమున కదలాడగా, అపరిమితమైన ఆనందంతో ఆమెకు అప్రయత్నంగా నమస్కరించాను.

ఆమె ఏదో ఆశీర్వదించినది. తరువాత నెమ్మదిగా ముందుకు వెళ్ళటం ప్రారంభించింది. నేనామెను అప్రయత్నంగా అనుసరించాను. త్రోవపొడుగునా మహాపురుషులు పలువురామెకు నమస్కరిస్తున్నారు. నావైపు చూసి మధుర మందహాసాలంకృతులై తలపంకిస్తున్నారు. నేను నిటలహస్త పరీతుడను, నిఖిలభావ పరివ్యాప్త చేతస్కుడను అయి, ఆమె ననుసరిస్తూన్నాను. దారిపొడుగునా శ్రావ్యమైన గానములు వినవస్తున్నాయి.

''దిగిరాను దిగిరాను దివినుండి భువికి'' ఎవరిదీ కంఠస్వరం. ఆ వైపుకు చూశాను. కవితా గంధర్వుడు, మహోల్లాసంతో పాడుతున్నాడు.

# నన్ను మరచితిరో!

నేను ముందుకి సాగిపోతున్నాను ఆమె వెనుకనే. వివిధ మహాకవులను చూడగల్గుతున్నాను,వారి కవిత్వాన్ని వారి నోట నుండే వింటున్నాను.

''అంతములేని ఈ భువనమంత పురాతన పాంథశాల'' అంటున్నది ఒక గాత్రం.

''— రోసము కల్గినం కవివరుల్ మముగెల్వుడు, గెల్చిరేని ఈ మీసము తీసి . . . తలలుంచి మొక్కమే'' ఏకమైన రెండు కవి హృదయముల సవాలు.

''— వాడుఁల కేదార గౌళ'' మహా ప్రస్థానికుని గళం విప్పదుతోంది.

''—ఏలోక మేగినా ఎందుకాలిడిన, పొగడెదను నా తల్లి భూమి భారతిని—'' యుగకర్త గీతం.

''పెరిగి విరిగితి విరిగి పెరిగితి—'' అంటూన్న కష్ట సుఖములపారమెరిగిన మరొక యుగకర్త.

మేమిద్దరం అలా ఎందరినో దాటుకుని వెళ్తున్నాం. మహాకవులన్నూమహారచయితలనూ చూశాను.

ఆమె ముమ్మందుకు నడిచి ఒక చోట ఆగింది. నేను ప్రశ్నార్థకంగా ఆమె వెన్కనే నిల్చిపోయాను.

ఆమె ఎన్నటికీ నన్ను చూడట్లేదు. చివరికి, ఆమె దృష్టి పడిన దృశ్యం చూశాను.

## పేరి రవికుమార్

అక్కడొక మహాపురుషుడు కూర్చుని ఉండెను. అతను మహాపురుషుడని ఎట్లు చెప్పగలుగుదుము. ఇదిఒకరహస్యము. సృష్టిలోని ఒక వైచిత్రి. ఒక వ్యక్తి ఉండును. అతను ఏదో ఒక విషయమునందు అపరిమిత జ్ఞానము కల్గియుండును. అట్టి

దగు ఆ జ్ఞానమాతని ముఖాది అవయవములందు ప్రకటితమగును- అవదు. కొందరుందురు. వారిని చూచిననే, ఈతడేదియో మహా శాస్త్రమునందు అమిత నిష్ణాతుడని పించును. అతడట్టివాడగును- కాదు. మరికొందరుందురు

తెలియును. నిజములు పలురకములు. --సరేనయ్యా నిజము తెలిసినది. వెను వెంటనే ఏమని తోచును. అయ్యో! ఇట్టి మహాపురుషుని మనమెందులకు తొలుత తృణీ కారమొనర్చితిమి. ఈ దృష్టి అంతియే. ఛీ! ఛీ! అనిపించును.




వారు సామాన్యుల వలె నుందురు. వారి హృద్గత భావములు అన్ని వేళలా ప్రకటితములు కావు. కానప్డు వారిని చూచిన మనసున ఒక గౌరవము కలగదు. దృష్టి ఆతని శరీర గతమై వుండును. ఆత్మగతమవ్వదు. ఎవ్వడురా వీడు? ఇంత వికారి అనుకొందము. తరువాత నిజము తెలియును. ఎట్లు

కావి, ఇతడట్లు కనిపించుటలేదు.

''అతనిని చూడుము'' అన్నదామె.

ఏదో ఆలోచిస్తూన్న నేను ఉలిక్కిపడి ''ఏమిటి'' అన్నాను.

ఆమె నా వైపుకు తిరిగి అన్నది. ''కవిత్వము గూర్చి నీ

మనసున కొన్ని సందేహములున్నవి. ఇలా వ్రాయవచ్చునా, వ్రాయకూడదా? వ్రాసిన లోకం ఏమనును? మొదలగునవి. అట్టి సందేహములు పోవలెనన్న ఈ మహాకవి జీవితము పరిశీలించుము.''

నేను అతని వైపు చూశాను. అతని చుట్టునూ సర్వత్రా వెన్నెలలు వ్యాపించి యున్నవి. అతడేదో ధ్యానములో ఉన్నట్లు తోచినది. వెన్నెల వెల్గులు క్షీణించినవి. కొంతచీకటి కొంత వెలుగు కన్పడుచున్నవి.

ఒక బాలుడు కన్పించినాడు. వీధి లాంతరు వెల్గులో ఏవో పద్యములు వ్రాసుకొనుచున్నాడు. అతని ఏకాగ్రత, దీక్ష అనన్యసామాన్యం. ఇంతలో అతని తండ్రి వచ్చి ఏదో అనెను. తండ్రీ కొడుకుల మధ్య ఏదియో ఒప్పందము కుదిరింది.

వెన్నెల కొంచెము ఎక్కువైనది.

ఆ బాలుడు ఇప్పుడు యువకుడైనాడు. ''గిరికుమారుడైనాడు.'' ప్రపంచమంతా తిరిగి తిరిగి ప్రేమ గీతుం నెన్నెవో పాడుకుంటున్నాడు. ''నవ్వుకొన్నవి తారకల్ నన్ను చూచి'' అనుకొంటున్నాడు.

రాబోవు పున్నమిని సూచిస్తున్నట్లు వెన్నెలలు వ్యాపించాయి.

అతడు భువనమంతా తిరిగి తిరిగి మరల ధరిత్రిపైకి వచ్చాడు. అతని కనుల బడినదొక వాగు. అనిమేష దృక్కులతో ఆవాగును చూచినాడు. ఎందుకో ఏ భావనకో అతని హృది చలించిపోయినది. అతని హృదంత రాళమున ఏ భావమో ఉరకలై నురుగలై తరగలై ప్రవహించింది. అటు యూగి, ఇటు యూగి, అటు కదలి ఇటు కదలి, అటు పొంగి ఇటు పొంగి నటనాలు మొదలెట్టి ప్రవహించి జలధీ గర్భ మధ్య స్థమైనది తెలుగింటి ఆడపడుచైనది- ''కిన్నెర'' అయినది.

పౌర్ణమీ శర్వరి అరుదెంచినది ప్రపంచమంతా ముగ్ధమై పోయినది.

అతను తన ప్రతిజ్ఞ మరచిపోలేదు. తత్పాలనకై అతను చదవని కావ్యములేదు. పరిశీలింపని ప్రబంధములేదు. కాళిదాస, భవభూతులు, నన్నయ పెద్దనాదులు అతని మనసున నిలిచినారు.

లోకమంత కంతకూ అధర్మ నిలయమై పోయినది. కలి ప్రబలుట కానవచ్చు చున్నది. మన శాస్త్రములను మనవారే ఎగతాళి చేసే దుస్థితి వచ్చినది. తెలుగన్న చులకనైపోజొచ్చినది.

ఆతని మనస్సు చలించి పోయినది. ఆర్ద్రమగు చిత్త వృత్తుల పురాభవ నిర్ణయమే నెన్ని జన్మమ్ములుగా ఆతని తమువున ఆంధ్రరక్తములు ప్రవహించినవోకాని, అతని గళము ఎలుగెత్తి ''ఆంధ్ర ప్రశస్తిని'' చాటినది.

అతను పూర్ణ కవియైనాడు.

కాని దేశాభిమాని- స్వభాషాభిమాని. దురభిమానికాడు. పలునాగరికతల ఎరిగినవాడయినాడు. భారత ధర్మశాస్త్ర పాశస్త్యమునెరిగిన వాడైనాడు. క్షీణించి పోతూన్న హిందూ ధర్మమును ఉద్ధరింపగా నడుంకట్టాడు. ఆర్షధర్మమునకు ''వేయి పడగల'' నీడ కల్పించాడు. భారతమాత గర్వించినది. కాని లోకులు పలుగాకులైనారు. లేని పోని నిందలు వేసారు. అతనిని కించపరిచారు.

కవి మనస్సు కల్లోలమైనది. పైకిచూచాడు. ''మాస్వామి!'' అని పిల్చాడు. విశ్వేశ్వరుడు భువికి దిగివచ్చాడు. చీకటి ఆవరించిన అతనికి వెలుగునిచ్చాడు. ''శశిని దూత'' చేసాడు. చేతికి త్రిశూలమునిచ్చాడు.

కవి ప్రౌఢుడైనాడు. ప్రతిజ్ఞ చెల్లించుకునే సమయం వచ్చినది. సంకల్పించాడు. వందల ఏండ్లుగా గల ఆంధ్ర సాహిత్య శిల్పమును ధ్యానించాడు. శిల్పియైనాడు. వాల్మీకి కవీంద్రుని స్మరించాడు మహా కవియైనాడు.

''కల్పవృక్షము'' వెలసినది.

తాను రామావతారమెత్తినందులకు తన జన్మయేధన్యమని తలచాడు నారాయణుడు. ''నిష్ఠావర్షదయోష మేఘపటలీ నిర్గచ్చదుద్యోతిత స్పష్టేరమ్మదమాలికా--- ద్రాఘిష్ఠమ్మై ఆ భిన్న చాపంబున మెసగిన రావము'' తలంపుకు వచ్చినది. స్వామి కరాస్ఫాలనము చేసినాడు. ''చెరకు గడవోలె నడిమికి విరిగిన ధనువు'' స్ఫురణకు వచ్చి లక్ష్మీదేవి తనువు పులకరించినది. తన సతిని అగ్ని పునీత కమ్మని తను ఎందుకు కోరాడో సరిగా ఊహించినందుకు స్వామి సంతసించాడు. శివ విష్ణు, బ్రహ్మలోకములలో మహాకవి కంఠ వినిర్గత గానం ప్రతిధ్వనించింది. ఆలోకాలను ప్రభవింప చేసింది.

మహాకవి, అప్పటికే కవి సమ్రాట్టు అయినాడు. శశిఅతని దూతయగుట చూసినది గంగ. తానును అతని చెంతకు పోయి నూత్న నూత్న వృత్తుల నేర్వాలనుకున్నది. అతని దెస పయనించినది. అతని కవనాధారమైనది.

కాని లోకము అంతకంతకూ భ్రష్టుపట్టిపోసాగినది. అతని మీద కువిమర్శలు బయలుదేరాయి. పాషాణపాకం అన్నారు కొంతమంది. ఇతనసలు కవేకాడని కొంతమంది అన్నారు. వారిని అతను పురుగుని చూచినట్లు చూశాడు.

గేయము, పద్యము, కవిత, వచనము, నాట్యము, నవల, కథ ఇత్యాది వివిధ ప్రక్రియలాతని కరమున పడి వినూత్నములైనాయి.

భారతదేశ చరిత్ర చూశాడు మహాకవి. పరదేశస్థుల చేతబడి నిజమునకు దూరమైనది. తన కర్తవ్యం గుర్తించాడు. మహాకవి చరిత్ర కారుడైనాడు. భరతమాత మెడలో ''పురాణ వైర గ్రంథమాల'' వేసినాడు.

మహాకవి సంగీతజ్ఞుడైనాడు. ''తుమ్మెద''నే సృష్టించాడు. ''శ్రీకృష్ణ సంగీతము'' నాలపించాడు. ''తానే గోపికయై'', తానే ''భ్రమరమై'' గీతలు పాడాడు. మదిలో విశ్వేశ్వరుని ధ్యానించాడు. కవి అద్వైతుడైనాడు. తాత్వికుడైనాడు. పునర్జన్మ రహస్యము చూపినాడు. పరభాషలోనున్న లోపములు చూపినాడు. ఈ భాష మనకు పనికిరాదన్నాడు. ''సర్గానికి నిచ్చెనలు వేసి'' విష్ణుశర్మ- తిక్కనల భువికి తెచ్చినాడు. శాస్త్ర సమ్మతముగా విమర్శించాడు. కవి భాషాశాస్త్రజ్ఞుడైనాడు.

నన్నయ, పెద్దన, కాళీదాస, నాచన సోమనాథుల కవిత్వ రహస్యముల విప్పిచూపినాడు- కవి విమర్శ కుడైనాడు. కావ్యానందము చెప్పినాడు. వ్యాఖ్యాత అయినాడు.

కవిత్వమంత కంతకూ చులకనై పోజొచ్చినది. వాదములు సిద్ధాంతములు ముఖ్యమైనాయి- కవిత్వము వేరైనది. అర్థవంతమైన కవిత్వం కాకుండా అర్థం వెతుక్కునే కవిత్వం ప్రముఖమైనది.

తెలియక పోయినా, కవిదే తప్పన్నారు. ఇతను అభ్యుదయ వాది కాడన్నారు. అవునన్న వాళ్ళని దూషించారు.

అతను మాత్రం నిశ్చలుడు. మేరుధీరగంభీరమైన అంతరంగుడు.

-------------------

హఠాత్తుగా దృశ్యమంతా మాయమైనది. మరలా నాకు మొదటి దృశ్యం కనిపించింది. ఎదురుగా అతను. ప్రక్కన ఈ కవిత కన్నియ.

చాలా సేపు మాట్లాడలేక పోయాను. ఆమే అన్నది- ''ఓయీ! ఇది ఆ కవి జీవితము. నీకెందులకు చూపించితిననగా, పోనుపోను మీ రాతనిని మరచుచున్నారు. ఆతని మహా కావ్యముల మరచుచున్నారు. అతనిని తృణీకరించుచున్నారు. అలఘుస్వాదురసావతారధిషణాహంకార సంభార దోహల బ్రాహ్మీ మయమూర్తిని కాదంటున్నారు.''

ఇంతలో ఆయన లేచి మా దిశగా వచ్చారు. ఇప్పుడతని వైపు చూచిన ఇదియదియని తేల్చి వచింపగరాని మహత్వ భావన ఏదో మదిలో కలుగుతున్నది. నేను అట్టిఅనుభూతిలో ఉండగానే అతను మమ్ముచేరి, ఆమెకు నమస్కరించి నా వైపు ప్రశ్నార్థకంగా చూడడం ఆమె ఏదో చెప్పడం జరిగింది. నేను ఆ మూర్తిని చూస్తూండిపోయాను.

ఇంతలో ఆమె అడిగినది- ''ఓయీ! నీ సందేహములు తీరినవా?'' అని.

నేను తలూపాను. కాని అస్పష్టముగా మనస్సులో ఒక సందేహం మిగిలిపోయింది. అతని వైపు చూసి ఏదో అడగబోయాను. నా సందేహం గ్రహించినట్లు ఫకాల్మని నవ్వి, ఆయన ఇలా అన్నారు.

''నన్ను మరచితిరో తెల్గునాట మీరు
విశ్వనాథకులాంబోధి విధుని బహువి
చిత్ర చిత్ర ధ్వని బహువిచ్చిత్తి మన్మ
హాకృతి ప్రణేత సత్యనారాయణ కవి.''

1. డాక్టర్ కృష్ణకుమారి
2. యండమూరి వీరేంద్రనాథ్
3. చంద్ర
4. గోపాల చక్రవర్తి
5. నగ్నముని
6. తంబు
7. గోవిందరాజు సీతాదేవి
8. పద్మశ్రీ భానుమతి
9. తుర్లపాటి కుటుంబరావు
10. అదృష్టదీపక్
11. వివినమూర్తి
12. వాసా ప్రభావతి
13. వాసిరెడ్డి సీతాదేవి
14. శివారెడ్డి
15. సి. రాఘవాచారి
16. డాక్టర్ మహరాజ్
17. గద్దర్
18. శారదా అశోకవర్ధన్
19. కాకాని కమల
20. శ్రీమతి లక్ష్మీ రఘురాం
21. శ్రవణకుమార్
22. ద్వానాశాస్త్రి
23. నటరాజ రామకృష్ణ
24. వి. మధుసూదనరావు
25. కనుములూరు వెంకట శివయ్య
26. తెన్నేటి సుధ
27. కె. రామమోహనరాయ్